మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 93 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 8 ఏప్రిల్ 2025 | వెల : 2-00

## గ్యాస్ సిలిండర్ ధరల పెంపు

- వాణిజ్య సిలిండర్ ధర రూ.41, గృహావసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.50 పెంపు
- కేంద్ర పెట్రోలియం, సహాయ వాయువుల మంత్రి హర్దీప్‌సింగ్ పురీ వెల్లడి
- ఈ పెంపు ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుందని స్పష్టం
- ఈ పెంపు భారం వినియోగదారులపై పడబోదని.. చమురు కంపెనీలే దాన్ని భరిస్తాయని స్పష్టం



## పథకాలు దూరదర్శన్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి

**బాధ్యతల స్వీకరణ అనంతరం వార్తా విభాగం అధిపతి షఫి మహమ్మద్**



విజయవాడ

విజయవాడ దూరదర్శన్ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగం అధిపతిగా షఫి మహమ్మద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. షఫి మహమ్మద్ 2009 బ్యాచ్ కు చెందిన ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారి. ఆయన 2024 నవంబర్ నుంచి ప్రాంతీయ వార్తా విభాగంలో సహాయ సంచాలకుడిగా బాధ్యతలు - మిగతా3లో



## అడవి తల్లి ఒడిన జన సైనికుడు



**గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ఆశయం**

**2018లో ఈ ప్రాంతంలో రోడ్ల పరిస్థితి చూసి ఆవేదన చెందా**

**వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఏజెన్సీ అభివృద్ధి కోసం రూ. 92 కోట్లు ఖర్చు**

**కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ. 1,005 కోట్లు మంజూరు**

**అడవితల్లి బాట కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

స్వర్ణసాగరం డుంబ్రీగూడ

అడవినే నమ్ముకున్న గిరిపుత్రుల గురించి మనసుతో ఆలోచిస్తాం. వారి అభివృద్ధి, అభ్యున్నతి కోసం నిత్యం తపిస్తాం. మాకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదు. గిరి పుత్రుల సంపూర్ణ అభివృద్ధి, జీవనశైలి పెంపుదల ముఖ్యం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో గిరిజనుల అభివృద్ధికి రూ. 92 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే రూ.1005 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కేవలం మాటలు చెప్పి శంకుస్థాపన ఫలకాలు వేసి వెళ్లిపోవడం కాదని, వారం రోజుల్లోనే పనులు మొదలయ్యేలా, సకాలంలో పనులు పూర్తయ్యేలా చూసే బాధ్యతను తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామాల అనుసంధాన రోడ్లను నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన "అడవితల్లి బాట" కార్యక్రమాన్ని సోమవారం అరకు నియోజకవర్గం, డుంబ్రీగూడలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించారు. రూ. 1,005 కోట్లతో గిరిజన గ్రామాలను కలుపుతూ నిర్మించబోతున్న 558 రోడ్లకు సంబంధించి మొదటి దశలో పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగనుంది.

ఈ కార్యక్రమానికి శంకుస్థాపన అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. నేను మాటమీద నిలబడే మనిషిని. గిరిజనులు అంటే ఓట్లు.. సీట్లు అని ఎప్పుడూ చూడను. అడవి అంటే నాకు ప్రాణం. పచ్చని చెట్లను చూస్తే మనసు పులకిస్తుంది. అడవిని నమ్ముకుని బతికే గిరిబిడ్డల బతుకులను చూస్తే ఆవేదన కలుగుతుంది. 2018 పోరాట యాత్ర సమయంలో అరకులో వారం రోజుల పాటు పర్యటించాను. ఆ సమయం లో అడవి బిడ్డల కోసం ఏదైనా చేయాలని బలంగా సంకల్పించాను. వీరి వెతలు తీర్చేందుకు అధికారం ఉంటే బాగుంటుందని, గిరిపుత్రుల కోసం అధికారం ఇవ్వమని దేవుళ్లను కోరాను. అనుకున్నట్లే ప్రజలు బలమైన నమ్మకంతో 164 సీట్లు కూటమికి కట్టబెట్టి అధికారంలో నిలబెట్టారు. గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది - మిగతా3లో





## మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుంటా,

**భారీ మెజార్టీ ఇచ్చి నా గౌరవం నిలబెట్టారు**

**జూన్ నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు**

**మనఇల్లు -మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి లోకేష్**

స్వర్ణసాగరం మంగళగిరి

భారతదేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని అందుకు ప్రజలందరి సహకారం కావాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు %-% మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో సోమవారం తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం ప్రజలకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది దశాబ్దాలుగా మీ అందరి కల. తొలివిడతలో 3వేలమంది పట్టాలిస్తున్నాం. 2వ విడతలో - మిగతా3లో

## ఆరోగ్యాంధ్రే లక్ష్యం

**అమరావతిలో 200 ఎకరాల్లో మెగా మెడిసిటీ**

**ఖతార్ ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు**

**105 నియోజకవర్గాల్లో మల్టీ స్పెషాలిటీలు**

**పీపీపీ విధానంలో ఏర్పాటు చేస్తాం**

**ఆరోగ్యశ్రీ కేసుల్లో 50 శాతం వాటికే**

**ఆరోగ్య వివరాలతో హెల్త్ డిజీ లాకర్**

**26 నెలల్లో వర్చువల్ ఆస్పత్రులు**

**జూన్ 15న కుప్పంలో పైలట్ ప్రాజెక్టు**

**: చంద్రబాబు**



స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాల వారీగా హెల్త్ రిపోర్టులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర బడ్జెట్‌లో వైద్య రంగానికి రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తున్నామని.. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 80 శాతం మంది ప్రధానంగా 10 రకాల వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. "కేంద్రం దేశంలో 25 మెడిసిటీలను పెట్టాలనే యోచనలో ఉంది. ఖతార్ ప్రభుత్వ సహకారంతో అమరావతిలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)తో మెగా గ్లోబల్ మెడిసిటీ ఏర్పాటుపై కేంద్రాన్ని - మిగతా3లో

# వక్ఫ్ బిల్లు.. జేడీయూకు షాక్ తప్పదా



**పాట్నా :** ఎన్డీఏలో వక్ఫ్ బిల్లు సెగలు పుట్టిస్తోంది. పంతం పట్టి బిజెపి పార్లమెంటులో ఈ బిల్లును ఆమోదించుకుంది. కానీ దానికి అనుకూలంగా ఓటు వేసిన పార్టీలు ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నాయి. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్నారు. గత రెండు రోజులుగా ఈ రాజీనామాల పర్వం కొనసాగుతోంది. దీంతో జేడీయులో బలమైన చర్చ నడుస్తోంది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జెడియుకు ఇది గట్టి దెబ్బ. ఈ విషయంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ సైతం పునరాలోచనలో పడినట్లు సమాచారం.ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం టిడిపి , జెడియు. ఈసారి మిత్రుల సహకారం లేకుండానే కేంద్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి అగ్ర నేతలు భావించారు. కానీ ఎన్నికల ఫలితాల్లో సీన్ మారింది. మెజారిటీ మార్కుకు 40 ఎంపీ స్థానాల దూరంలో ఎన్డీఏ నిలిచిపోయింది. దీంతో 16 ఎంపీ సీట్లు తెచ్చుకున్న తెలుగుదేశం, 12 ఎంపీ సీట్లు గెలిచిన జేడీయు మద్దతు కీలకంగా మారింది. ఈ రెండు పార్టీలు మద్దతు తెలపడంతో ఎన్డీఏ అధికారంలోకి రాగలిగింది. ఎన్డీఏ కీలక భాగస్వాములుగా ఉన్న ఈ రెండు పార్టీలు.. తాజాగా వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలపాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. అయితే ఇది ఈ రెండు పార్టీలకు రాజకీయంగా నష్టం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఏపీ కంటే బీహార్లో ముస్లింల జనాభా అధికం. అయితే ఈ బిల్లు విషయంలో మద్దతు తెలపవద్దని నితీష్ కుమార్ తో పాటు చంద్రబాబుపై ముస్లింలు ఒత్తిడి చేశారు. కానీ వారిద్దరూ వినలేదు. అందుకే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు ముఖం చాటేశారు. బీహార్ లో అయితే బాహటంగానే వ్యతిరేకించగా.. ఏపీలో మాత్రం కొంతవరకు హాజరయ్యారు. అయితే ఈ బిల్లు ఆమోదం పొందడంతో ఇప్పుడు బీహార్లో జెడియుకు నేతలు గుడ్ బై చెబుతున్నారు. ఆ పార్టీ సీనియర్ నేతలు రాజునయ్యర్, తబరేజ్ సిద్ధికి ఆలిగ్, మహమ్మద్ షానవాజ్ మాలిక్, మహమ్మద్ ఖాసిం అన్సారీలు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈరోజు మరో సీనియర్ నేత నదీమ్ అక్తరు సైతం రాజీనామా ప్రకటించారు. వరుసగా ఐదుగురు సీనియర్లు జెడియుకు గుడ్ బై చెప్పడంతో మైనారిటీల బలం తగ్గినట్లు అయింది.బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్న తరుణంలో అందరి దృష్టి ఏపీపైపడింది. ఈ బిల్లునకు టిడిపి సైతం మద్దతు ప్రకటించింది. దీంతో ఆ పార్టీకి సైతం మైనారిటీలు దూరమయ్యే అవకాశం ఉంది. కానీ బీహార్ తో పోల్చుకుంటే ఏపీలో ముస్లింల సంఖ్య తక్కువ. తెలుగుదేశం పార్టీలో సైతం ముస్లిం నేతలు అంతంత మాత్రం. అందుకే ఆ స్థాయి ప్రభావం ఇక్కడ ఉండదని తెలుస్తోంది. అయితే మొన్నటి ఎన్నికల్లో టిడిపి కూటమికి మద్దతు తెలిపారు ముస్లింలు. అటువంటి వారంతా వచ్చే ఎన్నికల నాటికి దూరమయ్యే అవకాశం ఉందని వైసీపీ అంచనా వేస్తోంది. అయితే ఈ బిల్లును సవరించడంతో ముస్లింలకు అధిక ప్రయోజనమని.. తమ సూచన మేరకు ఈ బిల్లులో చాలావరకు సవరణలు తీసుకొచ్చారని టిడిపి చెబుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ట్రంప్ దూకుడుకు కళ్లెం పడేనా



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి వ్యతిరేకంగా అమెరికావ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లోని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో ఉద్యమించారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో ర్యాలీలు నిర్వహించి, ట్రంప్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిపక్షానికి ఇది అతిపెద్ద నిరసన ప్రదర్శనగా మారింది.టారీఫ్ పేరుతో ప్రపంచ దేశాలను ట్రంప్ భయపెడుతున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ చర్యల వల్ల అమెరికాకి కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకునే ప్రమాదం కనిపిస్తోంది. ఇందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ మద్దతుదారులు, అనుభవజ్ఞులు, ఎన్నికల సంస్కరణ కార్యకర్తలు సహా 150కి పైగా సంస్థల మద్దతుతో మొత్తం 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో ఈ హ్యాండ్స్ ఆఫ్ ర్యాలీలు జరిగాయి. అనేక చోట్ల ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. కాగా నిరసనకారులు శాంతియుత ఆందోళనలు చేపట్టడంతో ఎలాంటి అరెస్టు జరగలేదు.ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, వలసలు, ఆర్థిక వ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్కను విమర్శించడానికి నేషనల్ మాల్ అండ్ మిడ్టౌన్ మానహట్టన్ నుంచి బోస్టన్ కామన్, వివిధ రాష్ట్ర క్యాపిటల్స్ వరకు వేలాది మంది నిరసనకారులు అమెరికా అంతటా గుమిగూడారు. సియాటెల్లో నగరంలోని ప్రఖ్యాత స్పేస్ నీడిల్ సమీపంలో నిరసనకారులు "నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు.ట్రంప్ సలహాదారు, టెస్లా, స్పేస్ఎక్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కొత్తగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డీఓజీ) చీఫ్గా ప్రభుత్వ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. తన పని పన్ను చెల్లింపుదారులకు కోట్లాది రూపాయలు ఆదా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆయన చర్యలతో చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇది చర్చకు దారితీసింది.నేషనల్ మాల్ ర్యాలీలో హ్యూమన్ రైట్స్ క్యాంపెయిన్ అధ్యక్షుడు కెల్లీ రాబిన్సన్ ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్కు చెందిన పలువురు డెమొక్రటిక్ సభ్యులు కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు."మనం చూస్తున్న దాడులు కేవలం రాజకీయమైనవి కావు - అవి వ్యక్తిగతమైనవి. వారు మా పుస్తకాలను నిషేధించడానికి, హెచ్ఐవి నివారణ నిధులను తగ్గించడానికి, మా వైద్యులు, మా ఉపాధ్యాయులు, మా కుటుంబాలు, మా జీవితాలను నేరపూరితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు," అని కెల్లీ రాబిన్సన్ అన్నారు.లో నిరసనకారులు "ప్రజాస్వామ్యాన్ని నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)", "సామాజిక భద్రత నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)," వంటి బోర్డులను ప్రదర్శించారు. కొలంబస్లోని స్టేట్ హౌస్లో గుమిగూడిన వందలాది మందిలో ఒహాయోలోని డెలావేర్ కౌంటీకి చెందిన 66 ఏళ్ల రిటైర్డ్ రోజర్ బ్రూమ్ కూడా ఉన్నాడు. తాను ఒకప్పుడు రీగన్ రిపబ్లికన్గా గుర్తింపు తెచ్చుకున్నానని, కానీ ఆ తర్వాత ట్రంప్ పట్ల విరక్తి చెందానని చెప్పారు."ఆయన ఈ దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది కేవలం ఫిర్యాదుల పరిపాలన మాత్రమే," అని బ్రూమ్ అన్నారు.న్యూయార్క్ పెయింటర్ షైనా కెస్నర్ (43) మాన్హాటన్ నడిబొడ్డున కవాతు చేస్తున్న ఒక గుంపులో చేరి నిరసన తెలిపారు. "నేను చాలా కోపంగా ఉన్నాను. తెల్లజాతి రేపిస్టుల గుంపు మన దేశాన్ని శాసిస్తోంది. అది సరైనది కాదు," అని అన్నారు.ఫ్లోరిడాలోని జూపిటర్లో జరుగుతున్న సీనియర్ క్లబ్ చాంపియన్షిప్లో డొనాల్డ్ ట్రంప్ పాల్గొనగా పామ్ బీచ్ గార్డెన్స్లో వందలాది మంది నిరసనకారులు గుమిగూడి నిరసనలు తెలిపారు.అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది: అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత, మెడికేర్ను ఆయన ఎల్లప్పుడూ పరిరక్షిస్తారు. ఇంతలో, డెమొక్రాట్ల వైఖరి అక్రమ విదేశీయులకు సామాజిక భద్రత, మెడికేర్ ప్రయోజనాలను ఇస్తోంది. ఇది ఈ కార్యక్రమాలను దివాళా తీస్తుంది. అమెరికన్ సీనియర్లను అణచివేస్తుంది," అని వైట్ హౌస్ చెప్పుకొచ్చింది. మరో వైపు ట్రంప్ టారిఫ్ల మోతకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మరోవైపు అమెరికాలోనూ ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం ఉందని ఆదేశ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. టారిఫ్ ప్రభావంతో ఇరాన్ కరెన్సీ, ఇరానియన్ రియాల్ , మళ్లీ భారీ పతనాన్ని చవిచూసింది. ఒక అమెరికన్ డాలర్తో పోలిస్తే రియాల్ విలువ 10,43,000కి చేరుకుని చరిత్రలో అత్యంత కనిష్ఠ స్థాయిని తాకింది. ఈ సంక్షోభం నేపథ్యంలో రానున్న రోజుల్లో దీని విలువ ఎంతమేరకు తగ్గుతుందన్నది అనిశ్చితంగా మారింది. టెహ్రాన్లోని ఫెర్దౌసీ వీధి, దేశంలో కరెన్సీ మారక కేంద్రంగా ఉన్నప్పటికీ, అనేక మంది వ్యాపారులు నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు.రియాల్ పతనం వల్ల ఇరాన్లో ద్రవ్యోల్బణం 40% దాటింది. ఆహార ధరలు కొన్ని సందర్భాల్లో 100% వరకు పెరిగాయి. సామాన్య ప్రజలు తమ ఆదాయాన్ని డాలర్లు, బంగారం వంటి సురక్షిత ఆస్తుల్లోకి మార్చడం వల్ల రియాల్పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేయకపోతే, ఈ సంక్షోభం తీవ్రతరమై ఆర్థిక స్థిరత్వం మరింత దెబ్బతింటుంది. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉంది, లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది.

# ఆక్వారంగం.... సాయం కోసం ఎదురు చూపులు

**ఏలూరు :** అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. రైతుల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు చంద్రబాబు లేఖ రాశారు. ట్రంప్ విధిస్తున్న అడ్డగోలు సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్ర జీడీపీలో ఆక్వా రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భారత దేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా 27శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. వీటిలో రొయ్యలే 92శాతం వాటాను కలిగున్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత దేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు.ఇక ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10శాతం సుంకమే విధించింది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ వారికి అనుకూలంగా మారుతుందన్నారు. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ రెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్, భారత్ దేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది.అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా వెళ్లే అన్ని ఎగుమతులపైన ఈ భారం పడుతుందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. గతంలో వచ్చిన ఆర్డర్స్ కు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్ పోట్లలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది.యూరోపియన్ యూనియన్ లో భారతీయ ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్ ను ఆక్రమిస్తున్నాయని తెలిపారు చంద్రబాబు.ఇక వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్స్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే, ఇప్పుడు అంతిమ ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్స్ ల కారణంగా ఆ దేశాలు కూడా మనకిచ్చిన ఆర్డర్స్ ను రద్దు చేసుకున్నాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంటను ఎక్కడ ఉంచాలో కూడా తెలియడం లేదని గందరగోళమైన పరిస్థితిలో రైతాంగం ఉందని తెలిపారు. మరోవైపు 27శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్నారు చంద్రబాబు

## భారత్‌లో ఎయిర్ ట్యాక్సీ...



**హైదరాబాద్ :** భారతదేశంలో ఎయిర్ మొబిలిటీ రంగంలో ఒక పెద్ద మార్పు రాబోతోంది. సర్లా ఏవియేషన్ అనే ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ దేశంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీ "శూన్య"ను 2028 నాటికి విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మొదట ఈ సేవ బెంగళూరులో ప్రారంభించబడుతుంది. ఆ తర్వాత ఢిల్లీ, ముంబై, నోయిడా, పూణే వంటి మహానగరాలకు విస్తరించబడుతుంది.ఈ సేవను భారతదేశం అంతటా 5 సంవత్సరాలలో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ సీఈఓ అడ్రియన్ ష్మిట్ తెలిపారు. ప్రత్యేక విషయం ఏమిటంటే, దీని ఒక ట్రిప్ ధర ఓలా, ఊబర్ ప్రీమియం క్యాబ్ సర్వీస్‌తో సమానంగా ఉంటుంది. తద్వారా ఇది సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుంది.శూన్య ఎయిర్ టాక్సీ పూర్తిగా ఎలక్ట్రిక్ ప్లాట్‌ఫారమ్‌పై అభివృద్ధి చేయబడింది. ఇది గంటకు 250 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ఎగరగలదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 160 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. అయితే, ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి దీనిని 25 నుండి 30 కిలోమీటర్ల దూరంలోని నగర ప్రయాణాల కోసం ఉపయోగించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ టాక్సీలో ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు, ఒక డ్రైవర్ ప్రయాణించవచ్చు. దీని మొత్తం లోడింగ్ సామర్థ్యం దాదాపు 680 కిలోగ్రాములు. కంపెనీ ప్రస్తుతం దీని నమూనాను ప్రదర్శించింది, అయితే ఉత్పత్తి వెర్షన్‌లో అనేక సాంకేతిక నవీకరణలు చూడవచ్చు.శూన్య ఎయిర్ టాక్సీని కేవలం ప్రయాణీకుల రవాణా కోసం మాత్రమే కాకుండా, అత్యవసర వైద్య సేవల కోసం కూడా అభివృద్ధి చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని తీవ్రమైన రోగులను ట్రాఫిక్ నుండి తప్పించి సమయానికి ఆసుపత్రికి చేర్చడానికి ఉచిత ఎయిర్ అంబులెన్స్ సేవను కూడా ప్రారంభిస్తామని కంపెనీ ప్రకటించింది. ఈ ఆవిష్కరణ భారతదేశం ఏరోస్పేస్ టెక్నాలజీ, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ దిశగా ఒక విప్లవాత్మక అడుగుగా పరిగణించబడుతోంది.

## మ్యాట్రిమోనీ యప్ తో మోసం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌కు చెందిన ఒక యువతి ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తి చేతిలో లైంగిక వేధింపులకు, ఆర్థిక దోపిడీకి గురైంది. ఆమె ఫిర్యాదు ఆధారంగా, చిల్కల్‌గూడ పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడు, నాగోల్ నివాసి అయిన 34 ఏళ్ల కొర్రా రాజా అలియాస్ కొర్రా రాజ్ చౌహాన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మాయమాటలతో నమ్మించి బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నట్లు నిందితుడు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బాధితురాలు ఏప్రిల్ 1న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చిందిచిల్కలగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐఓ బి. అనుదీప్ మాట్లాడుతూ.. నిందితుడు మ్యాట్రిమోనియల్ యాప్ ద్వారా యువతిని సంప్రదించాడని, ఆమె నమ్మకాన్ని సంపాదించడానికి మూడు నెలలపాటు మాయ మాటలు చెప్పినట్లు గుర్తించారు. ఆమెతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పరచుకున్న తర్వాత, పలుమార్లు ఆమెపై లైంగిక దాడి చేశాడు. తరువాత ఆమె సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించి ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. రూ. 1.5 లక్షలు బలవంతంగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. కొర్రా రాజాకు ఆల్రెడీ మ్యారేజ్ అయినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.అతను మహిళలను ట్రాప్ చేసేందుకు మ్యాట్రిమోనియల్ సైట్లలో అనేక నకిలీ ప్రొఫైల్‌లను సృష్టించాడని పోలీసులు చెబుతున్నారు. బాధితులను ఆర్థికంగా, మానసికంగా దోపిడీ చేసేవాడని వెల్లడించారు. విచారణలో, నిందితుడు వివాహ యాప్‌ల ద్వారా చాలామంది మహిళలను వేధించినట్లు అంగీకరించాడు. పోలీసులు మ్యాట్రిమోనియల్ యాప్ నుంచి చాట్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీ రుజువులు, ఇతర డిజిటల్

## గ్యాస్ సిలిండర్ ధరల పెంపు

**న్యూఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం మధ్య తరగతి వినియోగదారులపై గ్యాస్ భారాన్ని పెంచేసింది. మరోసారి గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. గత వారంలో వాణిజ్య సిలిండర్ ధరను రూ.41కి పెంచిన కేంద్రం ఇప్పుడు గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్పిజి సిలిండర్‌పై రూ.50 పెంచింది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం, సహాయ వాయువుల మంత్రి హర్దీప్‌సింగ్ పురీ వెల్లడించారు.అయితే ఈ పెంపు ఉజ్వల పథకం లబ్ధిదారులకు కూడా వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అయితే దీంతో పాటు సోమవారం పెట్రోల్, డీజిల్‌పై రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ పెంపు భారం వినియోగదారులపై పడబోదని.. చమురు కంపెనీలే దాన్నీ భరిస్తాయని స్పష్టం చేసింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు ఏప్రిల్ 8వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి.

## 15 తర్వాత అమరావతికి మోడీ...

**అమరావతి :** గత టీడీపీ ప్రభుత్వంలో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ప్రధాని మోదీ.. పిడికెడు మట్టి, చెంబుడు నదీ జలాలను తీసుకొచ్చారు. నిధులిస్తారనుకుంటే, నీళ్లు, మట్టి మాత్రమే ఇచ్చారంటూ అప్పట్లో ఓ రేంజ్ లో సెటైర్లు పేలాయి. ఆ తర్వాత టీడీపీ, బీజేపీకి మధ్య వైరం మొదలు కావడంతో ఆ ప్రహసనాన్ని టీడీపీ నేతలే తీవ్రంగా తప్పుబట్టారు. మళ్లీ ఇప్పుడు అదే సీన్ రిపీట్ కాబోతోంది. ఈనెల 3వ వారంలో అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ రాబోతున్నారు. కనీసం ఈసారయినా ఆయన నిధులు తెస్తారా.. అమరావతికి, ఏపీకి ఏదైనా శుభవార్త చెబుతారా అనేది వేచి చూడాలి.ఈనెల మూడో వారం లేదా, నాలుగో వారంలో ప్రధాని మోదీ అమరావతికి వస్తారని తెలుస్తోంది. అధికారికంగా ఈ పర్యటన ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రధాని మోదీ రాక కోసం ప్రభుత్వం ఆల్రెడీ ఏర్పాట్లు చేస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవాన్ని ఆయన చేతుల మీదుగా మొదలు పెట్టడానికి ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమానికి లక్షమంది హాజరయ్యేలా, భారీ ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నారు. వెలగపూడి సమీపంలో రాష్ట్ర సచివాలయం వెనక ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. 250 ఎకరాల్లో సభ ఏర్పాట్లు చేస్తున్నారు. సభాప్రాంగణానికి చేరుకోడానికి 8 మార్గాలను గుర్తించారు, ఆయా మార్గాలకు ఇన్ చార్జ్ లను నియమించి అన్నీ పక్కాగా జరిగేలా చూస్తున్నారు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మూడు రాజధానుల కాన్సెప్ట్ పూర్తిగా పక్కనపడిపోయినట్టయింది. ఏపీకి ఏకైక రాజధాని అమరావతి అని తేలిపోయింది. వైసీపీ కూడా మూడు రాజధానుల నిర్ణయాన్ని అటకెక్కించేసిందని అర్థమవుతోంది. ఆ మధ్య శాసన మండలిలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కూడా మూడు రాజధానుల విషయంలో తాము ఆలోచించుకోవాల్సి ఉందన్నారు. అమరావతిని కాదంటే ఫలితం ఎలా ఉంటుందో జగన్ కి తెలిసొచ్చిందని టీడీపీ నేతలు అంటున్నారు. ఒకరకంగా జగన్ కూడా తన మూడు రాజధానుల నిర్ణయాన్ని పక్కనపెట్టేసినట్టేనని తేలిపోయింది. ఈ దశలో అమరావతి నిర్మాణాన్ని తిరిగి భుజానికెత్తుకున్నారు సీఎం చంద్రబాబు. ప్రపంచంలోనే గొప్ప రాజధానిగా అమరావతికి గుర్తింపు తెస్తామంటున్నారు.2014లో తొలిసారి ప్రధాన మంత్రి అయిన తర్వాత ఏపీ రాజధాని అమరావతికి మోదీ శంకుస్థాపన చేశారు. ఉద్దండరాయునిపాలెంలో రాజధాని నగర నిర్మాణానికి 2015 అక్టోబరు 22న విజయదశమి నాడు ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కొంతమేర పనులు జరిగినా అనుకున్న టైమ్ కి అవి పూర్తి కాలేదు. 2019లో ప్రభుత్వం మారడంతో అమరావతి నిర్మాణ పనులు ఆగిపోయాయి. జగన్ మూడు రాజధానుల వ్యూహం తెరపైకి తెచ్చారు. దీంతో అమరావతిని పక్కనపెట్టారు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి పనుల్లో పురోగతి కనపడుతోంది. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి తిరిగి ప్రధాని మోదీనే ఆహ్వానించారు సీఎం చంద్రబాబు. మోదీతో కొత్త నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయిస్తారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/1906



# అడవి తల్లి ఒడిన జన సైనికుడు

-మొదటిపేజీ తరువాయి

జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం తీసుకువచ్చింది. 500 జనాభా లోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలన్న గొప్ప సంకల్పానికి ప్రధాన మంత్రి జన్ మన్ కార్యక్రమం ఉపయోగపడు తుంది. ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు.

అడిగిన వెంటనే సీఎం నిధులు మంజూరు..

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దగ్గరకు వెళ్లి నేను అడిగిన పని పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభివృద్ధికి రోడ్లు వేయాలని కోరాను. అడిగిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి రూ. 49 కోట్లు ఇవ్వడం చాలా సంతోషం కలిగించింది. అడవితల్లిబాటకు ముఖ్యమంత్రి చంద్రబాబు బలం ఇచ్చారు.

నేను ఓట్ల కోసమో.. రాజకీయం చేయడం కోసమో ఇక్కడికి రాలేదు. ఓట్ల కోసం రాజకీయం కోసం అయితే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ పేర్లు చెప్పేవాడిని కాదు. పార్టీలు, ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి. పార్టీల మధ్య వైరుధ్య భావాలు ఉండడం సహజం. అలా సిద్ధాంత బేధాలు ఉన్నంత మాత్రాన శత్రువులు అయిపోరు. ప్రజల అభివృద్ధి కోసం కూర్చుని మాట్లాడుకుంటే చాలా పనులు అవుతాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలోని 13,326 పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు సంబంధించిన నిధులను పెంచాం. గత ప్రభుత్వంలో ఎన్నికయిన గ్రామాల సర్పంచులు అని చూడకుండా ఆ



నిధులను మంచి కోసం వారికి అందించాం. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనం. రాష్ట్రంలో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ లేదు. ప్రస్తుతం అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నాం. మిగిలిన గ్రామాలకు కూడా సమీపకాలంలో పూర్తి చేస్తాం.

అరకు కాఫీ దేశానికి ప్రసిద్ధి. ప్రస్తుతం అరకులో కాఫీ తోటలు 2.25 లక్షల ఎకరాల్లో ఉన్నాయి. మరో లక్ష ఎకరాల్లో కాఫీ తోటలు పెంచేందుకు, ఎత్తయిన ప్రాంతాల్లో ఉద్యానవనాలు పెంచేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి సాయం చేయాలని కలెక్టర్ కోరారు. దీనిపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి వెంటనే పనులను చేసేందుకు అనుమతులు ఇచ్చేలా ప్రయత్నిస్తాం. ఏ మాత్రం అవకాశం ఉన్నా అరకు ప్రాంతంలో కాఫీ తోటల పెంపుదలకు ప్రోత్సాహం ఇస్తాం. కాఫీ ఉత్పత్తుల సాగు పెరిగితే స్థానిక యువతకు ఉపాధి మెండుగా లభిస్తుంది. దీనివల్ల అరకు ప్రాంతంలో ప్రజల జీవన శైలి మెరుగవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

# ఆరోగ్యాంధ్రే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

సంప్రదించగా సుముఖత వ్యక్తం చేసింది. ఈ మెడిసిటీ కోసం 200 ఎకరాలు కేటాయించి.. అందులో 100 ఎకరాలు హెల్త్‌కేర్ సేవలకు, 40 ఎకరాలు నివాసాలకు, 20 ఎకరాలు వాణిజ్య అవసరాలకు, 20 ఎకరాలు సర్వీస్ జోన్‌కు వినియోగించుకునేలా విధానాలు రూపొందించాం. హెల్త్ టూరిజానికీ ఇది ఉపయోగపడుతుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తామన్నారు. ప్రస్తుతం 175 నియోజకవర్గాలకు 70 చోట్లే మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు ఉన్నాయన్నారు. మిగతా 105 నియోజకవర్గాల్లో పీపీపీ విధానంలో నిర్మిస్తామని, అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) అందిస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ కేసుల్లో 50 శాతం వీటికే రిఫర్ చేసి నిలబడేలా చూస్తామని, వీటి నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయిస్తామని వివరించారు. "ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ల జారీలో ఏపీ ముందంజలో ఉంది. రాష్ట్ర జనాభాలో 88% మందికి హెల్త్ అకౌంట్లు రూపొందించాం. వర్చువల్ ఆస్పత్రులను రాష్ట్ర వ్యాప్తంగా తీసుకురావాలన్న లక్ష్యంతో కుప్పం నియోజకవర్గంలోని 5 మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు. జూన్ 15న దీనిని ప్రారంభిస్తామన్నారు. "26 నెలల్లో ఈ వర్చువల్ ఆస్పత్రులను పూర్తి చేస్తాం. ప్రతి ఒక్కరి హెల్త్ రికార్డులను డిజిటల్ లాకర్‌లో పెడతాం. మొబైల్ వైద్య వాహనాల ద్వారా ఇంటి వద్దే పరీక్షలు చేయిస్తాం. డాక్టర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సేవలందిస్తారు" అని వివరించారు. "ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారం తో ముందుకెళ్తున్నాం. ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున న్యూట్రిఫుల్ యాప్ ను డెవలప్ చేశారు. ప్రస్తుతం 4 లక్షల మంది దీనిని అనుసరిస్తున్నారు" అన్నారు.

**సీఎం చెప్పిన ఆరోగ్య సూత్రాలు**

పాఠశాల విద్య నుంచే ఆహారపు అలవాట్లు.. ఆరోగ్యం అంశాన్ని కూడా ఒక సబ్జెక్టుగా పెట్టాలన్న ఆలోచన ఉందని చంద్రబాబు చెప్పారు. ప్రతి రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం, ప్రాణా యామం చేస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. 'నలుగు రు ఉన్న కుటుంబంలో వంటనూనె నెలకు 2 లీటర్లు, చక్కెర 3 కేజీల కన్నా ఎక్కువ వినియోగించకుండా చూసుకోవాలి. ఉప్పు వినియోగం తగ్గిస్తే 40 శాతం మేర గుండెపోట్లు తగ్గుతాయి' అని తెలిపారు. రోజూ అరగంట నడవడం, దైవ చింతనలో గడ పడం ద్వారా ఒత్తిడి తగ్గుతుందన్నారు. పొగాకు, డ్రగ్స్, అల్క హాల్‌ను దూరం పెడితే కేన్సర్, లివర్, కిడ్నీ సమస్యలు తగ్గుతా యని చెప్పారు. జంక్ ఫుడ్, పాలిష్డ్ బియ్యం తినడం తగ్గించి మిల్లెట్స్, ముడి బియ్యం, కూరగాయలు ఎక్కువగా తినాలని సూచించారు.

**వైద్యసేవలు మెరుగు**



గత మూడు నెలల్లో ప్రభుత్వాసుపత్రుల పట్ల పలు అంశాల్లో ప్రజల్లో సానుకూలత మరింత పెరిగింది. అయితే పరిశుభ్రతపై పెదవి విరుస్తున్నారు. ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజాభిప్రాయాన్ని సేకరించిన ఆర్టీజీఎస్ ఆ వివరాలను సోమవారం విడుదల చేసింది. ఈ ఏడాది జనవరి 27, ఫిబ్రవరి 7, మార్చి 5న, తాజాగా సోమవారం సీఎం చంద్రబాబు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. తాజా సర్వేలో ప్రజాభిప్రాయం 78.13 శాతానికి పెరిగిందని ఆర్టీజీఎస్ వెల్లడించింది. డాక్టర్ రాసిన మందులు ఇచ్చే అంశంపై సానుకూలత 18.65శాతం పెరిగిందని పేర్కొంది. సెకండరీ ఆసుపత్రులకు సంబంధించి కూడా వైద్యసేవలపై ప్రజల్లో సానుకూలత పెరిగిందని ఆర్టీజీఎస్ వెల్లడించింది.

# ప్రవీణ్ కేసు.. కొత్త మలుపులు..

**రాజమండ్రి, విజయవాడ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయంలో క్రమక్రమంగా మీడియా, సోషల్ మీడియా హడావిడి కాస్త తగ్గింది. ఆందోళనకారులు కూడా కాస్త చల్లబడ్డారు. అయితే అప్పటికే జరగాల్సిందందా జరిగిపోయిం ది. సోషల్ మీడియాలో ఎవరికివారు విశ్లేషకులైపోయారు. అది ప్రమాదం కాదు, హత్యేనంటూ తీర్మానించేశారు. ఆ హత్య ఎలా జరిగిందో కూడా వివరిస్తున్నట్టుగా మాట్లాడారు. ప్రవీణ్ పగడాల సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చేంత వరకు మీడియా, సోషల్ మీడియాలో అది ప్రమాదం కాదు, హత్యేనంటూ హోరెత్తిపోయింది. కానీ సీసీ టీవీ ఫుటేజీలు బయటపడిన తర్వాత ఈ కేసులో చిక్కుముడులు ఒక్కొక్కటే వీడుతున్నాయి. పోలీస్ విచారణపై తమకు నమ్మకం ఉందని ఎక్కువగా స్పందించవద్దని కుటుంబ సభ్యులే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వరుస కేసులు నమోదవడం విశేషం.ప్రవీణ్ పగడాల మరణం తర్వాత సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ వైరల్ గా మారింది. కొంతమంది తీవ్రంగా స్పందించారు. మతాలను మధ్యలోకి తీసుకొచ్చారు. గతంలో వార్నింగ్ లు ఇచ్చినవారే ఇప్పుడు చంపేసి ఉంటారని అనుమానించారు. సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చిన తర్వాత కూడా ఇది ముమ్మాటికీ హత్యనంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ చేసిన వ్యాఖ్యల్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. అది హత్యే అయితే అందుకు మీ దగ్గరున్న ఆధారాలు చూపండి అంటూ నోటీసులిచ్చారు. హర్షకుమార్ కూడా తగ్గేది లేదన్నారు. అసలు అది హత్య కాదంటూ మీ దగ్గర ఉన్న ఆధారేంటో చూపెట్టాలన్నారు. తాను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా వివరాలు రాబడతానని చెబుతున్నారు.హర్షకుమార్ సంగతి పక్కనపెడితే.. క్రిస్టియన్ సామాజిక వర్గం నుంచి కూడా కొంతమంది పాస్టర్లు, ఇతర సంఘాల నేతలు ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన మృతి విషయంలో ఏపీ పోలీసులు నిజాలు దాచిపెడుతున్నారని కూడా ఆరోపించారు. సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేశారు. ఈ ఆరోపణలన్నిటినీ పోలీసులు నిశితంగా గమనించారు. అసత్య ప్రచారం చేయొద్దని, మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని గతంలోనే పోలీసులు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా కొంతమంది మరింత దూకుడుగా వ్యవహరించారు. అప్పటికప్పుడు పోలీసులు సంయమనం పాటించారు. ప్రవీణ్ పగడాల మృతిపై ఆందోళనలు కాస్త సద్దుమణిగిన తర్వాత ఆరోపణలు చేసిన వారిపై దృష్టి పెట్టారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వారిపై కూడా వారు ఫోకస్ పెంచారు. వారందరికీ ఇప్పుడు నోటీసులిస్తున్నారు. ఆయన మృతి విషయంలో ఏమైనా కొత్త విషయాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలంటున్నారు. అదే సమయంలో మరింత దూకుడుగా వ్యవహరించి, తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టారుప్రవీణ్ మరణంపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజల్ని రెచ్చగొడుతున్నారనే ఆరోపణలపై తాజాగా ఇద్దరిపై కేసులు పెట్టారు పోలీసులు. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాకు చెందిన పాస్టర్ అజయ్ పై తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. వైసీపీ క్రైస్తవ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నిలింగంపై కూడా కేసు నమోదైంది.

## మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుంటా,

-మొదటిపేజీ తరువాయి

ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి పట్టాలిస్తాం. అటవీ, ఇరిగేషన్ భూములు టైం పడుతుంది, 3వవిడతలో అందజేస్తాం. ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఇంటిపట్టాలు అందజేస్తున్నా. ఇచ్చిన మాట ప్రకారం 3వేలమందికి బట్టలుపెట్టి మరీ పట్టాలను అయిదురోజులపాటు నిలబడి ఇస్తున్నా. మంగళగిరిలో పోటీచేయడం. 2019 ఎన్నికల్లో 21రోజుల ముందు టిడిపి అభ్యర్థిగా మీ ముందునిలబడ్డా... ఒకరినొకరు అర్థం చేసుకునేలోపే ఎన్నికలైపోయాయి, 5,300 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యా. మొదటిరోజు బాధ కలిగింది. రెండోరోజు నుంచి నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజలకు సేవచేయాలి, మంగళగిరి ప్రజల మనసు గెల్చుకోవాలన్న లక్ష్యంతో ఆనాటి నుంచి పనిచేశా. మీ ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని పథకాన్ని ప్రవేశపెట్టాం, ఈరోజుకు కూడా ఉచితంగా మందులు ఇస్తున్నాం. మహిళలు సొంతకాళ్లపై నిలబడేందుకు కుట్టుశిక్షణ ఇచ్చి, మిషన్లు అందజేసి పని కల్పిస్తున్నాం. పిల్లలు ఆడుకునేందుకు సొంత నిధులతో క్రీడాప్రాంగణం ఏర్పాటుచేయడంతోపాటు మంగళగిరి ప్రీమియం లీగ్ కూడా ప్రవేశపెట్టాం. రచ్చబండ లో మీ అందరికీ చెప్పా, నేను ఓడిపోయిన సంఖ్యలో పదిరెట్ల మెజారిటీ 53 వేలతో గెలిపించండి, మీ కోసం పోరాడతాను, మీరిచ్చే మెజారిటీ కొండంత బలం ఇస్తుందని చెప్పా. ఈనెల 13వతేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నాం. నేను ఓడిపోయి నపుడు అందరూ ఎగతాళి చేశారు. ఇటీవల ఎన్నికల్లో మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు. ఎన్నికలపుడు అందరూ సర్వేలు చేస్తారు. టిడిపిలో సర్వేలో కూడా కుప్పంకంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక బాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినాఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91వేల మెజారిటీతో గెలిచా. స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టాం. ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు ప్రతిగడపకు వచ్చి చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు. ఎంటిఎంసి పరిధిలో వెయ్యిటన్నుల చెత్త బయటకువచ్చింది. చెత్త రోడ్లపై వేయొద్దని ప్రజలను కోరుతున్నా. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## రాములోరికి 11న సీఎం చంద్రబాబు ముత్యాల తలంబ్రాలు సమర్పణ

**ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సందర్శన**

**ఒంటిమిట్ట :** కడప జిల్లా ఒంటిమిట్ట లో ఉన్న రాములోరికి సీఎం చంద్రబాబు 11వ తేదీ ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సోమవారం ఏర్పాట్లను పరిశీలించింది. ఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం కోసం ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రులు వెల్లడించారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజా ప్రతినిధులు ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు ఏర్పాట్ల పర్యవేక్షణకు అధికారుల సన్నద్ధతగా ఉండాలని ఆదేశించారు.

## పథకాలు దూరదర్శన్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి

-మొదటిపేజీ తరువాయి

నిర్వహిస్తున్నారు. గతంలో ఒడిషా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ పోర్టుబ్లయిర్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన పలు విభాగాల్లో పనిచేశారు. క్షేత్ర ప్రచార విభాగం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆకాశవాణిలో వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తించారు. కేంద్ర ప్రభుత్వంచే వెలువడుతున్న యోజన అభివృద్ధి మాసపత్రికకు సంపాదకుడిగా, డిఒపిటి ప్రాంతీయ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహించారు. దూరదర్శన్ వార్తా విభాగాన్ని మరింతగా మెరుగ్గా తీర్చిదిద్దుతామని, ప్రభుత్వ పథకాలను దూరదర్శన్ ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడానికి కృషి చేస్తానని షఫి మహమ్మద్ తెలిపారు.

## వైసీపీ సీఎంగా.. భారతి

**విజయవాడ :** వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదుప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుందిఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

## గర్భం కాని గర్భం... 9 నెలల తర్వాత అసలు రహస్యం

**రాజమండ్రి :** అమ్మా.. అనే పిలుపు మహిళల జీవితంలో ఎంతో అమూల్యమైనది. అమ్మతనంతోనే తమ జీవితం పరిపూర్ణమవుతుందని ఎంతో మంది మహిళలు నమ్ముతారు. అయితే, ప్రస్తుతమున్న కాలంలో అమ్మతనం అనేది చాలా మంది మహిళలకు అంత సులువుగా దొరకట్లేదు. సంతానలేమి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. పెళ్లైన ఎన్నో జంటలు సంతానం కోసం ఏళ్లపాటు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇదే పరిస్థితి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలానికి చెందిన ఓ మహిళకు ఎదురైంది. పెండ్లి జరిగి ఏళ్లు గడుస్తున్నా గర్భం దాల్చకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లోవాళ్ల మాటలు భరించలేక ఆ మహిళ ఎవ్వరూ ఊహించని సాహసానికి ఒడిగట్టింది. దీంతో తొమ్మిది నెలలు మానసిక యాతన అనుభవించింది.దేవీపట్నం మండలంకు చెందిన జంటకు పెళ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం కలగలేదు. దీంతో మహిళ సంతానలేమి కారణంగా సూటిపోటి మాటలు ఎదర్కోక తప్పలేదు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# మోడీ పాలనలో....కార్పొరేట్ల కోసం 'ప్రభుత్వ రంగానికి ఉరి'

## మోడీ వైఖరి మారకుంటే నిరవధిక సమ్మె

## పోస్టల్ రాష్ట్ర మహాసభల్లో వక్తల ఆగ్రహం

స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి



కార్పొరేట్లను సంతృప్తి పరచటానికి ప్రభుత్వ రంగానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉరి వేస్తోందని వక్తలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చూస్తూ కూర్చుంటే మోడీ దేశాన్ని కార్పొరేట్ పరం చేయడం ఖాయమని హెచ్చరించారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో ప్రారంభమైన ఆల్ ఇండియా4వ ద్వైవార్షిక సర్కిల్ సమావేశాల్లో భాగంగా సోమవారం డెలిగేట్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ పోస్ట్ మెన్, ఎంటీఎస్ జనరల్ సెక్రటరీ ఆర్పీ సారంగ్ హాజరయ్యారు. మోడీ విధానాలపై సారంగ్ నిప్పులు చెరిగారు. లాభాల్లో నడుస్తున్న పోస్టల్ తో పాటు రైల్వే, రోడ్డు, రవాణా, బొగ్గు గనులు, ఓడల నిర్మాణం, డిఫెన్స్, విద్యుత్తు, స్టీలు, పెట్రోలియం, టెలికం, బ్యాంకు, ఇన్సూరెన్స్ రంగాలను ప్రైవేటుపరం చేయటానికి మోడీ ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఉద్యోగ, కార్మికుల సమస్య కాదనీ, ప్రజలు కూడా ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. 2014 నుంచి తపాలా శాఖను కార్పొరేట్ పరం చేసేందుకు మోడీ ప్రయత్నాలు చేస్తున్నాడని మండిపడ్డారు. అందులో భాగంగా మాజీ క్యాబినేట్ కార్యదర్శి టీఎస్ఆర్ సుబ్రమణ్యం నేతృత్వంలో టాస్క్ పోర్స్ కమిటీని కూడా వేసిందన్నారు.లాభదాయకమైన పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, స్పీడ్ పోస్ట్, పార్సిల్ వంటి విభాగాలను కార్పొరేట్ చేయడానికి ప్రత్యేక విభాగాలను నియమించినట్లు తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ ఎన్ఎఫ్ పీఈ, అనుబంధ సంఘాలు సమ్మె చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే కరోనా కాలంలో రైతులు నిర్వహించిన సమ్మెకు మద్దతు తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారనే నెపంతో ఎన్ఎఫ్ పీఈ గుర్తింపును రద్దు చేసిందన్నారు. దీనిపై జార్ఖండ్ హైకోర్టు స్టే ఇచ్చినా అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని చెప్పారు. ఇదివరకు ఎప్పుడూ లేనివిధంగా అధికారులు, ఉద్యోగులపై పనిభారం పెంచుతూ టార్గెట్లను విధిస్తూ వేదింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా పలు రకాలుగా ఉద్యోగులను వేదింపులకు గురిచేస్తూ రావాల్సిన రాయితీలను రాకుండా నిలిపివేస్తున్నారని చెప్పారు. తపాలా ప్రైవేటీకరణలో భాగంగా పీవోఎస్ బీ ఖాతాలను ఐపీపీబీకి మళ్లించడం ద్వారా చిన్న మొత్తాల పొదుపు విభాగం పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతిలో వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకుని తపాలా ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం సర్కిల్ వర్కింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి పోస్టల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మోడీ మెడలు వంచేందుకై తీర్మానం చేశారు. ఆల్ ఇండియా పోస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సర్కిల్ సెక్రటరీ బి.శ్రీధర్ బాబు, మహదేవయ్య, పాండురంగారావు, శరత్ కుమార్, శ్రీనివాసరావు, స్థానిక సంఘం నాయకులు కే. మురళి, కుర్షిద్ బేగం, మదన్ మోహన్ రెడ్డి, మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారీ బైకు ర్యాలీ చేసిన తెలుగు తమ్ముళ్లు.





గుండుమల తిప్పేస్వామి 64వ పుట్టినరోజు సందర్భంగా 64 మంది రక్తదానం చేశారు.

మడకశిర ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పాలు బ్రెడ్లను పంపిణీ చేసిన తెలుగు తమ్ముళ్లు.

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 7

మడకశిర పట్టణం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు మెట్టుబండ ఆంజనేయస్వామి దేవస్థానం నందు పూజలు నిర్వహించి అక్కడ నుంచి భారీ బైక్ ర్యాలీతో టపాకాయలు పేల్చి ఎన్టీఆర్ సర్కిల్ కు చేరుకొని స్వీట్లను పంచి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి , రక్తదాన శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, మడకశిర ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పాలు బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా లీకల్ సెల్ రాధాకృష్ణ సార్, క్లాస్ 1 కాంట్రాక్టర్ జయప్ప, జిల్లా మైనార్టీ సెల్ భక్తర్ సాబ్, కృప జిల్లా అధ్యక్షుడు గోవిందప్ప,మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు ఉమాశంకర్, రాజా, శ్రీనివాస్, బలరాం, రమేష్, హనుమంతు,నాగేంద్ర, విక్రం టైలర్ ఈశ్వర్, సీనప్ప, వెంకట లక్ష్మమ్మ, సుధాకర్ నాయక్ ,క్లస్టర్ ఇంచార్జిలు నరేష్ కన్నా, నాగరాజు, నాగరాజు ,ప్రధాన కార్యదర్శిలు, రంగే గౌడ్, పుల్లయ్య, కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు,మీడియా కోఆర్డినేటర్ రవి, తెలుగు యువత తిమ్మరాజు, హాస్పిటల్ కమిటీ మెంబర్ మంజునాథ్ ,మారుతి రెడ్డి, రవీంద్రారెడ్డి, రఘురాం, జైపాల్, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, యూనిట్, బూత్, ఇన్చార్జిలు, అన్ని అనుబంధ కమిటీ నాయకులు, పాల్గొన్నారు.

# ఏపీఐఐసీకి ఒక సెంటు భూమి కూడా ఇచ్చేది లేదు



ఇరుగుళం సమావేశంలో పలు రైతులు ఏకగ్రీవ తీర్మానం

సత్యవేడు స్వర్ణ సాగరం ఏప్రిల్ 7

సత్యవేడు మండలం ఇరుగుళం, కొల్లడం,పెద్దఈటిపాకం,రాళ్లకుప్పం గ్రామాల్లో ఏపీఐఐసీ ద్వారా సేకరిస్తున్న బలవంతపు భూసేకరణను మానుకోవాలని పలువురు రైతులు కోరారు.ఈ ప్రాంతంలో రెండో విడత భూసేకరణకు సంబంధించి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో సోమవారం ఇరుగుళం గ్రామంలో పలువురు రైతులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు విజయశంకర రెడ్డి,బాలసుందరం రెడ్డి మాట్లాడుతూ ఏపీఐఐసీకి ఒక సెంటు భూమి కూడా ఇచ్చేది లేదన్నారు.గతంలో ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు సమయంలోనే పారిశ్రామిక వాడకు భూములు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేయలేదన్నారు.ఈ నేపథ్యంలో 2007లో మొదటి దశ భూ సేకరణ సందర్భంగా ఇరుగుళం,కొల్లడం,పెద్ద ఈటిపాకం తదితర గ్రామాల్లోని రైతులు భూములు ఇవ్వకపోవడాన్ని వారు గుర్తు చేశారు.దీనిపై అనేక పోరాటాలు,ఆందోళనలో కూడా చేయడం జరిగింది అన్నారు.దీంతోపాటు మొదటి దశ భూసేకరించి మినహాయించాలని అప్పట్లోనే రైతులు పలువురు కోర్టును కూడా ఆశ్రయించినట్టు గుర్తు చేశారు.పైగా ప్రస్తుతం భూముల విపరీతంగా పెరగడంతో ఏపీఐఐసీకి భూములు ఇవ్వడానికి ఎవరు ముందుకు వచ్చే ప్రసక్తే లేదన్నారు.ఒక ఇరుగుళం గ్రామంలోని దాదాపు 1100 ఎకరాల వరకు ఉన్నట్టు వారి వివరించారు.బలవంతపు భూసేకరణ చేపడితే రైతులందరూ ప్రతిఘటించడం జరుగుతుందన్నారు. అందువల్ల ఈ ప్రాంతంలో భూసేకరణను ఆపాలన్నారు.పైగా ఇప్పటికే ప్రత్యేక ఆర్థిక మండలిలో ఇంకా 40 శాతం భూములు ఖాళీగా ఉండగా మళ్లీ మూసాకన్ ఎందుకని వారు ప్రశ్నించారు.ఈ మేరకు రైతులు పలువురు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు.ఇక్కడ రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు.ఈ సమావేశంలో రైతులు శ్రీరామచంద్ర రెడ్డి,నిరంజన్ రెడ్డి,సుశీల్ కుమార్ రెడ్డి,మునిచంద్రారెడ్డి,ప్రతాపరెడ్డి, శ్రీధర్ రెడ్డి,రవి రెడ్డి,మురళినాయుడు,రజనీకాంత్, రాజేష్,మనోజ్,ధనంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ డైరెక్టర్లకు సన్మానం

అమరాపురం స్వర్ణ సాగరం ఏప్రిల్ 7



మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నూతనంగా మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా అమరాపురం రత్న శ్రీ చంద్రశేఖర్ గుప్తా, విరపాక్షప్పలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తమపై నమ్మకంతో పదవులను రైతులకు రైతు కూలీలకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు జయకుమార్, నవీన్ కుమార్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, తమ్ముడేపల్లిపంచాయతీ కన్వీనర్ హనుమంతరాయ, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మారుతి ప్రసాద్, దాదా పీర్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజ్, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, ,డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, , చెరువు సంఘం అధ్యక్షుడు గురు సిద్ధప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప, ప్రభాకర్, మంజు ,పుల్లికుంట నాగరాజు, రాజు, ఎంపీటీసీ ఓంకార్ నిరంజన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో సినీ దర్శకుడు మారుతి

కాణిపాకం ఏప్రిల్ 7 స్వర్ణ సాగరం



గణనాధుని సేవలో సినీ దర్శకుడు మారుతి. కానిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న సినీ దర్శకుడు మారుతి , స్వామి వారి దర్శించుకున్నారు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు.

# ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



నాగలాపురం - స్వర్ణ సాగరం ఏప్రిల్ 07:

సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి.ఆదిమూలం జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ సమాచార చట్టకు ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ ఎం సురేష్, నాగలాపురం ఐటీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేష్,మాజీ ఎంపీపీ మురళి,టి ఎన్ టి యు సి తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బాబు,జనసేన మండల యువత అధ్యక్షుడు దేవా,రగేష్,మహేష్, తదితరులు పాల్గొని పూలమాలవేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# సిరోలు మండలం లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్




స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 07

సిరోలు మండలం వస్రం తండా ఉక్కుల తండా తాళ్ల సంకిసా గ్రామంలో సోమవారం నిర్వహించిన జై బాపు,జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, పాల్గొని మాట్లాడారు డా. బి ఆర్ అంబేద్కర్, విధివిధానాలు ఆయన ఆశయాలు భారతదేశంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను తెలియపరుస్తూ ప్రతిజ్ఞ చేపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరోలు మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాము నాయక్, బోడ రమేష్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంగోత్ నాగేశ్వరరావు,ఆంగోత్ సురేష్ నాయక్, సీరోల్ మండల యువజన నాయకుడు కురివి మండల వైస్ ప్రెసిడెంట్ మల్లి కంటి కంటి సురేష్,మహేందర్ రెడ్డి, మహేష బిక్షమయ్య, కనకం బాబు, మరియు వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు



గుడిబండ స్వర్ణ సాగరం ఏప్రిల్ 07

గుడిబండ మండలంలో ఘనంగా ప్రజా నాయకుడు మడకశిర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు జరుపుకోన్నారు. ఈ సందర్భంగా గుడిబండ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజల కోసం ఆలోచిస్తూ కష్టపడుతున్న గుండుమల తిప్పేస్వామికి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని గుడిబండ మండల ప్రజల తరుపున కోరుకొన్నారు. గౌరవనీయులు మడకశిర ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆదేశాల మేరకు ఘనంగా గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలను గుడిబండ మండల కేంద్రంలో నిర్వహించారు. అనంతరం మడకశిర టి ఎన్ టి యూ సి అధ్యక్షులు బాలెపల్లి బి యూ రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్లస్టర్ ఇంచార్జ్ భీమ్ రాజ్ ఆధ్వర్యంలో గుడిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుడిబండ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా వీరశైవ లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్,ప్రధాన కార్యదర్శి ప్రకాష్, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, సన్న మరప్ప, లాయర్ శివకుమార్, గుడిబండ ఎంపీటీసీ శశిధర్, డీలర్ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం, మాజీ ఎంపిటిసి వెంకటేష్, బాదే పల్లప్ప,సిటీ స్వామి, కరెకర స్వామి, కొంకల్లు రామాంజి ఎ ఛ్ అర్ హట్టి శ్రీనివాస్,సిద్ధేశప్ప, జయాన్న,రాజన్న,నాచేపల్లి గంగాధర్,క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, డీలర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం



# స్వామి వారి అభివృద్ధి పథకాలకు విరాళం



కాణిపాకం ఏప్రిల్ 7 స్వర్ణ సాగరం

స్వామి వారి పథకాలకు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం – 1,00,000 రూపాయలు, మరియు గో సంరక్షణ ట్రస్ట్ విరాళం – 50,000 రూపాయలు, మొత్తం 1,50,000దాత . సి.హెచ్. రవి శంకర్ , వారి కుటుంబ సభ్యులు హైదరాబాద్ వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

## శ్రీరామ నవమి నాడు మిరియాల బాబా గౌసియా ఆశ్రమం చేరిన సాయి బాబా పవిత్ర గంధం





రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 06

శ్రీరామ నవమి పావన పండుగను పురస్కరించుకొని రేణిగుంట సాయి బాబా ఆలయ కమిటీ నవమి పండుగ వేడుక భాగంలో సాయి బాబా పవిత్ర గంధం మరియు జెండాలను ఊరేగింపు గా పట్టణ పురవీధులలో ఊరేగిస్తూ మిరియాల బాబా గౌసియా ఆశ్రమానికి చేర్చి సుల్తానుల్ అవులియా దస్తగిరి స్వామి కృప కు పాత్రుల్లైయ్యారు. గౌసియా ఆశ్రమ పీఠాధిపతి ఖ్వాజా జుబేర్ హయాత్ అలీ షా ఖాదరీ తమ శిష్య బృందంతో కలిసి సాయి బాబా గంధం తో విచ్చేసిన సాయి భక్తులను సాదరంగా స్వాగతం పలికారు. సాయి భక్తులకు పానక ప్రసాదాన్ని అందించారు. సాయి బాబా గంధాన్ని దస్తగిరి స్వామి మరియు మిరియాల బాబా సన్నిధి లో ఉంచి భక్తి గీతాలు ఆలపించి భక్తి శ్రద్ధలతో ఫాతెహ్ ను నిర్వహించారు. పీఠాధిపతి జుబేర్ హయాత్ ఖాదరీ విచ్చేసిన సాయు భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ రామ నవమి పావన దినాన సద్గురు సాయి బాబా ఆలయాల్లో గంధాన్ని ఊరేగించే కార్యక్రమంలో భాగంగా మిరియాల బాబా గౌసియా ఆశ్రమానికి విచ్చేయటం చాలా శుభ సూచకం అని తెలిపారు, ఈ ఆనవాయితీ మిరియాల బాబా భౌతికంగా ఉన్న రోజుల నుండి రేణిగుంట సాయి బాబా ఆలయ కమిటీ కొనసాజిస్తున్నట్టు తెలిపారు, సాయి బాబా తన సూక్తి అయిన కుల మత రహితంగా మానవ జీవనాన్ని కొనసాగించే విధానాన్ని మన రేణిగుంట సాయి బాబా ఆలయ కమిటీ తూచా తప్పకుండా ప్రతి సంవత్సరం కొనసాగించటం ప్రశంసనీయం అని, ఈ కార్యక్రమం కుల మత రహితమైన మానవా హితం కు గొప్ప నిదర్శనం అని తెలుపుతూ, సాయి బాబా ఆలయ కమిటీ మరియు భక్తులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వైభవంగా అమరాపురంలో శ్రీరామనవమి వేడుకలు

అమరాపురం స్వర్ణ సాగరం ఏప్రిల్ 7



మండల కేంద్రమైన అమరాపురం డి గొల్లహట్టిలో హిందూ శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో యువకుల సమక్షంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు గజ, శివరాజ్ భరత్, శివకుమార్ , పూజారి మంజు నాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాముని చిత్రపటానికి విశేష పూజ నిర్వహించి విచ్చేసిన భక్తులకు పానకం పెసరబండ్లు మరియు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. అదేవిధంగా శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీరామనవమి వేడుకల సందర్భంగా శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీరాముని కళ్యాణోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు భరత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. మండల వ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో కూడా వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 7



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం లో ని క్లస్టర్ లు వారీగా పార్టీ సభ్యత్వం కార్డు ల ను పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్ పంపిణి చేసారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మురళి మోహన్ మాట్లాడుతూ అనుకోని సంఘటనలు జరిగి ప్రమాదాలకు గురై కుటుంబం లోని వ్యక్తులు కోల్పోతే తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ధరణి,పార్టీ జనరల్ సెక్రటరీ జనార్దన్. టిఎన్ టి యు సి ప్రెసిడెంట్ కొండేటి శివ, మడుపోలూరు సూరి, తేకుమంద టిడిపి బిసి యువనాయకుడు మణి,మరియు టిడిపి నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వేము లో నూతన ఒరవడికి శ్రీకారం కళాశాల చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు

పూతలపట్టు స్వర్ణ సాగరం ఏప్రిల్ 7

పూతలపట్టు వేము ఇంజనీరింగ్ కళాశాలలో నూతన వరవడి మొదలుకానుందని కళాశాల చైర్మన్ అన్నారు .సోమ వారం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వ సూచనలతో ఎ.ఐ.సి.టి.ఈ సహకారంతో ఐడియా ల్యాబు ను త్వరలో ప్రారంభించినట్లు ఆయన వివరించారు. దీని ద్వారా వినూత్న ఆలోచన గల యువత స్వయంగా అభివృద్ధి పథంలో పయనించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు . ఇందుకోసం ఇండియా మొత్తం ఇంజనీరింగ్ కళాశాలలను ఎంపిక చేయగా ఇందు లో వేము ఇంజనీరింగ్ కళాశాల ఉండడం సంతోషనీయ మన్నారు రు.90 లక్షలు విలువగల యంత్రాలను అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. నూతన వొడవల్లతో వచ్చే విద్యార్థులకు కళాశాలలోనే ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి యువతకు ఇదో చక్కని అవకాశం అని పేర్కొన్నారు. నూతన ఆలోచనలతో రూపొందించిన తమ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ద్వారా నడుస్తున్న అహ్మదాబాదు లోని ఈ డి ఐ ఐ ద్వారా పాలుపంచుకోవచ్చు అని తెలిపారు. మూడు సంవత్సరాల పాటు ఈ ప్రక్రియ ఉంటుందన్నారు.

వాతావరణ కాలుష్యానికి చెక్ ...ప్రస్తుతం డీజిల్ పెట్రోల్ వాహనాల ద్వారా నడుస్తున్న వాహనాలతో అనేక ప్రమాదాలు తరుముకొసు_న్నాయి .ఈ తరుణంలో విద్యుత్ వాహనాల వినియోగం ఎంతో ఉపయోగకరమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఇందుకనుగుణంగా బెంగళూరు నగరంలోని టెక్నాలజీ కంపెనీ ద్వారా ఒప్పందం చేసుకోవడం జరిగింది. పెట్రోల్ డీజిల్ వాహనాలను విద్యుత్ వాహనాలుగా మార్చేందుకు తమ విద్యార్థుల ద్వారా రూపకల్పనకు శ్రీకారం చుడుతున్నామని వివరించారు. ఇందుకోసం ఇప్పటికే 20 మంది విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు .ఈనెల చివరిలోగా రెండు ఆటోలను ప్రారంభించనున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే పదివేల ఆటోలను విద్యుత్వాహనాలుగా తయారు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. కళాశాల



ముందు వాహనాలకు చార్జింగ్ పాయింట్ కూడా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా ఇంజనీరింగ్ కళాశాల తో పాటు డి.ఫార్మసీ, బి.ఫార్మసీ కళాశాలను కూడా ప్రారంభించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ కిలారి తెలిపారు. ఇప్పటికే రూ .6 కోట్లతో నూతన భవనం కూడా అందుబాటులో ఉందన్నారు. గ్రామీణ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారీ ర్యాలీ

### రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్

స్వర్ణ సాగరం డోర్నకల్ ఏప్రిల్ 07

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ , నినాదంతో సోమవారం డోర్నకల్ మండలం ములకలపల్లి, దానియ తండా, మల్లయ్య కుంట తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాజ్యాంగ పరిరక్షణ యాత్రను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. బిజెపి బిఆర్ఎస్ కలిసి రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని విమర్శించారు. వరదల్లో డామేజ్ అయిన ములకలపల్లి, పురుషోత్తయగూడెం ,బాలిని ధర్మారం ,వంతేనలకు అతి త్వరలో టెండర్లు కాబోతున్నాయని చెప్పారు. ములకలపల్లి గ్రామ అభివృద్ధికి 70 లక్షల రూపాయలు కేటాయించామని తెలిపారు. డోర్నకల్ పట్టణానికి అడ్వాన్స్ టెక్నాలజీ కాలేజ్ రాబోతుం దన్నారు. గత ప్రభుత్వంలో ఒక రైతుబంధు బతుకమ్మ చీరలు మాత్రమే ప్రజలకు ఇచ్చారన్నారు. 20 లక్షల కోట్లు ప్రజా





ధనాన్ని కొల్లగొట్టి కెసిఆర్ కుటుంబం ఐదు,అరు, టీవీ ఛానళ్లు రెండు మూడు పేపర్లు పెట్టుకొని ప్రభుత్వం మీద సీఎం రేవంత్ రెడ్డి మీద విషం చల్లితే ఆకాశం మీద ఉమ్ము వేసినట్టేనని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ,అమిత్ షా, కెసిఆర్, పెత్తందారి వ్యవస్థ ను తీసుకురావాలని చూస్తున్నారని చెప్పారు. స్వతంత్రం వచ్చిన తర్వాత గ్రామాలలో సిసి రోడ్లు, కరెంటు, పాఠశాలలు లేవని మొత్తం చీకటి మయంగా అస్తవ్యస్తంగా ఉన్న గ్రామాల కు ఐడ్రాల్ పవర్ స్టేషన్, థర్మల్ పవర్ స్టేషన్, స్థాపించి కరెంటు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాసం శేఖర్,కాలం రవీందర్ రెడ్డి, తాళ్లూరి హను మ, మాజీ సర్పంచులు రాంప్రసాద్,సరోజ వెంకన్న, జగదీశ్,బానోత్ శ్రీను, సురేష్,బండ్ల వేంకన్న, శంకర్ నాయ క్, హరి కృష్ణ, ఖాదర్ బాబా, అంగోత్ సురేష్, మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యల పై అవగాహన కార్యక్రమం నిర్వహణ .





చిత్తూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 7

చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీస్ ఆదేశాల మేరకు డి.టి.సి డి.ఎస్పీ. జె.రాంబాబు పర్యవేక్షణలో ఈ రోజు మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం నందు జిల్లా అగ్నిమాపక అధికారి సి.పెద్ది రెడ్డి సహకారంతో చిత్తూరు జిల్లా పోలీసు సిబ్బంది సుమారు 90 మందికి అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యల పై అవగాహన కార్యక్రమం మరియు ప్రాక్టికల్ డెమో నిర్వహించి అవగాహన కల్పిస్తూ శిక్షణను ఇచ్చారు.ఈ సందర్భముగా అగ్నిమాపక అధికారి పెద్ది రెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగే సందర్భాలలో తీసుకోవాల్సిన ప్రాథమిక జాగ్రత్తలు, వివిధ రకాల అగ్ని నుంచి రక్షణ మార్గాలు, అగ్నిమాపక పరికరాల వాడకం, సురక్షిత మార్గాల ఏర్పాట్లు, అత్యవసర సమయంలో స్పందించే తీరుపై విపులంగా వివరించారు. అగ్ని మాపక దళ సిబ్బంది ప్రత్యక్షంగా ఫైర్ ఎస్టింగిషర్, వాటర్ మిస్ట్, హెూస్ రీల్స్ వాడకాన్ని చూపించి, ప్రమాద సమయంలో ఎలా స్పందించాలో ప్రాక్టికల్ డెమోల ద్వారా ప్రదర్శించారు.డి.టి.సి డి.ఎస్పీ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం పోలీస్ సిబ్బందిలో అప్రమత్తత పెంచడమే కాకుండా, వారి సమయస్ఫూర్తిని పెంపొందించే దిశగా ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, ఏదైనా అగ్నిప్రమాదం జరిగినప్పుడు, ప్రాథమికంగా స్పందించే సామర్థ్యం ప్రతి ఒక్కరికి ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ శిక్షణ చేపట్టామని తెలిపారు.జిల్లా పోలీస్ శాఖ తరపున అగ్నిమాపక శాఖకు అంకితభావంతో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రయోజనకర కార్యక్రమాలు మరింత జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్పీ. జె.రాంబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి సి.పెద్ది రెడ్డి, అగ్నిమాపక మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాలమాకుల పల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించిన రెవెన్యూ అధికారులు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 7

బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలివారిపల్లి పంచాయతీ పాలమాకులపల్లి గ్రామం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభను ఈరోజు పాలమాకులపల్లి గ్రామంలో రెవిన్యూ అధికారులు నిర్వహించారు.రెవిన్ ఇన్స్పెక్టర్ గ్రామ సర్వేయర్ వీఆర్వో మాట్లాడుతూ రీ సర్వే ని గ్రామస్తులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు పట్టాదారు పాస్ పుస్తకం



ఆధార్ కార్డు ఫోటో తీసుకురావాలని తెలియజేశారు ఇదివరకే రీసర్వేల నూరు మందికి వన్ బి అడంగల్ కాపీలు వస్తున్నాయని గ్రామ సర్వేయర్ తెలియజేశారు ఈ కార్యక్రమానికి వీఆర్వో భబిత పబ్లిక్ ప్రాసిక్యూటర్





న్యాయవాది జ్యోతినాథ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు

అమరాపురం స్వర్ణ సాగరం ఏప్రిల్ 7

మండల కేంద్రమైన అమరాపురం లో మాజీ ఎమ్మెల్సీ మడకశిరనియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకల సందర్భంగా సోమవారం చోళమాంబదేవి దేవాలయం నందు విశేష పూజలను తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాజీ ఎమ్మెల్సీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్ మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు జయకుమార్, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ , మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, రామిరెడ్డి, తమ్ముడేపల్లిపంచాయతీ కన్వీనర్ హనుమంతరాయ, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు,, మారుతి ప్రసాద్, దాదా పీర్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు నాగరాజ్, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, నియోజకవర్గ,డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, హనుమంతు,, చెరువు సంఘం



అధ్యక్షుడు గురు సిద్ధప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నప్ప, ప్రభాకర్, సీతారాం, యువ నాయకుడు మంజు, నాగరాజు, రాజు, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, శివలింగప్ప, తదితర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా వీరాపురం నందు మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను స్థానిక నాయకులు చన్నప్ప రఘు రమేష్ తిప్పేస్వామి శివన్న తదితరులతోపాటు కార్యకర్తలు జరుపుతున్నారు. హేమవతి గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకల సందర్భంగాహేంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించి భారీ ఎత్తున నాయకుల సమక్షంలో జన్మ దినవేడుకలనునిర్వహించారు. స్థానిక నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్ ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయ కుమార్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, యువ నాయకుడు మంజునాథ్ నాయకులు తిప్పజ ,కృష్ణమూర్తి, ఓంకార్ స్వామి, శివకుమార్, శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, తిప్పేస్వామి,శివన్న, నింగే గౌడ్, ప్రకాష్ ,మాజీ ఎంపీపీ రామిరెడ్డి ,మహా లింగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు గౌడ రంగప్ప చంద్రప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## కనిగిరి నియోజకవర్గంలోని వైసీపీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించినకనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



### వైసీపీ పార్టీలోనే కొనసాగుతా-మాజీ ఎమ్మెల్యే బాబురావు

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 07

కనిగిరి నియోజకవర్గం లోని వైసీపీ కుటుంబ సభ్యులకు అండగా ఉండి వైసీపీ పార్టీ బలోపేతం చేద్దామని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు.సోమవారం సియస్ పురం మండలం కార్యకర్తలు సమావేశంలో ముఖ్య అతిధిలుగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు పాల్గొన్నారు. కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేరకు నియోజకవర్గం అన్ని మండలాలకు సలహాలతో,అందరి సీనియర్ నాయకులు సలహాలతో ఈ కమిటీలు ఏర్పాటు చేయటం జరుగుతుంధన్నారు.అని అన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలం అయినది అని, నియోజకవర్గం అందరికీ అండగా ఉంటానని ఓడిపోయిన మరుక్షణం నుండే నియోజకవర్గం లో పర్యటిస్తున్నానని అందరం కలిసి కట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో కనిగిరిలో పార్టీ జెండా ఎగురవేసి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపినిచ్చారు.ఈ సమావేశానికి ప్రత్యేక అతిధిగా వచ్చిన మాజీ శాసన సభ్యులు కదిరి బాబురావు మాట్లాడుతూ చివరివరకూ వైసీపీ లోనే కొనసాగుతానని,2024 ఎన్నికల్లో దద్దాల నారాయణ యాదవ్ తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన జగనన్న ఇంచార్జి గా నారాయణ నే నియమించారు కాబట్టి అందరం కలిసికట్టుగా ఆయన గెలుపుకోసం పనిచేద్దాం మని అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలిచేవిధంగా కష్టపడాలి అని సూచించారు..నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఎస్ పురం మండల అధ్యక్షులు పాలగుళ్ల మల్లి కార్జున రెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి, కల్లూరి రామిరెడ్డి,పులి శాంతి, తమ్మినేని సుజాత, గట్ల విజయభ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణం సులభతరం కానున్నపంబన్ బ్రిడ్జ్ భాజపా రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి



నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 7

రామేశ్వరం రైలు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయనున్న పంబన్ వర్టికల్ లిఫ్ట్ సీ బ్రిడ్జ్‌ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఏప్రిల్ 7న ప్రారంభించిన విషయం దేశానికి గర్వకారణమని భాజపా రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ – "దేశ అభివృద్ధికి, రవాణా సౌకర్యాలకు పెద్దపీట వేసే విధంగా ప్రధానమంత్రి మోదీ చేపడుతున్న ప్రాజెక్టులలో పంబన్ బ్రిడ్జ్ ఎంతో కీలకమైనది. వందేళ్ళుగా సేవలందించిన పాత బ్రిడ్జ్‌కు ప్రత్యామ్నాయంగా 2.08 కిలోమీటర్ల పొడవుతో నిర్మించిన ఈ కొత్త బ్రిడ్జ్ ద్వారా రామేశ్వరం ప్రయాణం వేగంగా, సురక్షితంగా మారుతుంది. ఉత్తరాది నుండి దక్షిణానికి – వారణాసి, అయోధ్య నుండి రామేశ్వరం వరకు నేరుగా రైళ్లు రావడం ద్వారా ఈ ప్రాంతానికి మతపరమైన, పర్యాటకపరమైన ప్రాధాన్యత మరింత పెరుగుతుంది. ఇదంతా మోదీ దూరదృష్టి వల్లే సాధ్యమైందని"ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు ఆమె పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతోందని రాజేశ్వరి పేర్కొన్నారు.

## గణనాధుని సేవలో టిటిడి దేవస్థానం బోర్డు సభ్యులు శాంతారామ్,

### ఆంధ్రప్రదేశ్ ఆర్టిసి వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం

కానిపాకం ఏప్రిల్ 7 స్వర్ణ సాగరం



గణనాథన సేవలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారామ్, ఆంధ్రప్రదేశ్ ఆర్టిసి వైస్ చైర్మన్ మునిరత్నం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు శాంతారామ్ , మరియు ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి . ఎస్ . మునిరత్నం , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈవో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట నుండి తిరుపతి కి బదిలీ అయిన ఐపిఎఫ్ సందీప్

### ఐపీఎఫ్ ను ఘనంగా సన్మానించిన ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, ఐపీఎఫ్ మధుసూదన్ రావు, సర్పంచ్ నగేష్

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 07



రేణిగుంట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిఐ సందీప్ కుమార్ ను రేణిగుంట ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, తిరుపతి ఐపీఎఫ్ మధుసూదన్ రావు, సర్పంచ్ నగేశం ఘనంగా సన్మానించారు. రేణిగుంట ఐపిఎఫ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సందీప్ కుమార్ బదిలీపై తిరుపతికి వెళ్లారు. ఐపీఎఫ్ సందీప్ కుమార్ ను పట్టణ ప్రముఖులు, మార్వాడీలు, టాక్సీ స్టాండ్ అసోసియేషన్ నాయకులు, రైల్వే కూలి పోర్టర్ లు ఐపీఎఫ్ ను ఘనంగా సన్మానించారు.

## గిరిజన కాలనీలో పర్యటించిన సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 7

మండలంలోని కొత్త కోడూరు బీచ్ సమీపంలోని గిరిజన కాలనీ ని సోమవారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలోపర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను జనసేన నేత దృష్టికి తెచ్చారుగిరిజనుల సమస్యలను సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకుని పోయి పరిష్కరిస్తామని తెలిపారు గిరిజన కాలనీలను ఆదర్శ కాలనీలుగా తీర్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు తోటపల్లి గూడూరు మండల అధ్యక్షులు అంకెం సందీప్ వెంకటాచల మండల కార్యదర్శి ఎస్ శ్రీహరి శ్రావణ్ విజయ్ రావుల సాయి పాల్గొన్నారు

## గ్రీవెన్స్ సెల్ లోనే సమస్యలకు పరిష్కారం- గాలి మురళి నాయుడు



స్వర్ణ సాగరం - శ్రీకాళహస్తి

శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన సమస్యల పరిష్కార వేదికలో మండల రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు, మండల అభివృద్ధి అధికారి సురేంద్రనాథ్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు మాట్లాడుతూ మండలం లో భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ మాఫియా, ఇసుక మాఫియా లను అడ్డుకోవాలని, గ్రామాల్లో మంచినీటి సమస్యల ను తీర్చాలని అధికారులను కోరారు. అధికారులు స్పందిస్తూ సమస్యలపై త్వరగా స్పందిస్తామని హామీ ఇచ్చారు.

## డ్రైనేజీ సమస్యలపై ఫిర్యాదు రావడంతో సమస్యలను పరిష్కరిస్తున్న ఎంపీడీవో ధనలక్ష్మి




ఐరాల ,ఏప్రిల్ 7 స్వర్ణ సాగరం

మండలంలో డ్రైనేజీ సమస్యలపై ఫిర్యాదు రావడంతో సమస్యలను పరిష్కరిస్తున్న ఐరాల ఎంపీడీవో ధనలక్ష్మి. సోమవారం మండలంలోని కోళ్లపల్లి గ్రామపంచాయతీ లోని చంగనపల్లి గ్రామంలో డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదు రావడంతో సమస్యను పరిష్కరిస్తున్న ఐరాల ఎంపీడీవో ధనలక్ష్మి, కామినాయన పల్లి గ్రామపంచాయతీ లోని కుమ్మరపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ క్లీనింగ్ పనులను పరిశీలించిన ఎంపీడీవో, ఆమె మాట్లాడుతూ మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తెలిసిన యెడల తక్షణమే వాటిపై పరిశీలించి తగు చర్యలు తీసుకొని సమస్య పరిష్కరిస్తానని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ. నందకుమార్, విస్తరణ అధికారి శ్యామల, కోళ్ల పల్లి పంచాయతీ సెక్రెటరీ షణ్ముగం, పారిశుద్ధ్య కార్మికుడు సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన వేడుకులు.







## మండలంలో పల్లె, పల్లెలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.

బుచ్చినాయుడు కండ్రిగ స్వర్ణసాగరం ఏప్రిల్ 7

బుచ్చినాయుడు కండ్రిగ మండలం హెడ్ క్వార్టర్స్ బస్టాండ్ ప్రాంగణం నందు సోమవారం సత్య వేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసి కేకును కట్ చేసి పరస్పరం ఒకరికి ఒకరు తినిపించుకుంటూ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం అన్న దాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనునిత్యం ప్రజలలో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని వారి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంపూర్ణ ఆరోగ్య లతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి నాయుడు, మనిచంద్ర నాయుడు, కార్తీక్ నాయుడు,ఎక్స్ జడ్పిటిసి వీర రాఘవులు, వెంకటరత్నం, రామనాథం, బాబు నాయుడు, సురేంద్ర నాయుడు,నాని నాయుడు, పవన్, మన్మధ నాయుడు మరియు సర్పంచ్లు, ఇంకా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

## కన్నుల పండువుగా సీతారాముల కళ్యాణం





### ఉభయకర్తలుగా దొమ్మరాజు మోహన్ రాజు -సరస్వతి, దొమ్మరాజు ఓబుల రాజు-శ్యామల దంపతులు

### 600 మంది గ్రామస్తులకు అన్నదానం

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 07

: శ్రీరామనవమి వేడుకలలో భాగంగా మండల పరిధిలోని పెద్దపరియ రాచపాలెం గ్రామంలో శ్రీరాముని మందిరంలో సీతారాములకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన దొమ్మరాజు మోహన్ రాజు- సరస్వతి, దుమ్మరాజు ఓబుల్ రాజు -శ్యామల దంపతులు సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి, పూజా సామాగ్రి, తీర్థ ప్రసాదాలను మేళ తాళాలు బాణాసంచా కాల్పుల నడుమ ఆలయానికి ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. ఆలయ పండితులు ఉభయ కర్తల

గోత్రనామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాములను ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. ఆలయ పండితులు ఉభయకర్తలకు పూజలు చేసి సీతారాముల కళ్యాణం ను వేడుకగా నిర్వహించారు. మధ్యాహ్నం దొమ్మరాజు మోహన్ రాజు -సరస్వతి, దొమ్మరాజు ఓబుల రాజు-శ్యామల దంపతులు ఉభయ కర్తలగా వ్యవహరించి 600 మంది గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. రాత్రి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.

## కె ఎస్ ఎం ఎడ్యుకేషన్ సొసైటీ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంచి నీటి సదుపాయం



కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 07

బంగారు బాల్యం, "వాటర్ బెల్" కార్యక్రమంలో భాగంగా సోమవారం

కె ఎస్ ఎం ఎడ్యుకేషన్ సొసైటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాశీపురం, కాశిరెడ్డి నగర్, దేవాంగ నగర్,టకారి పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశారు."వాటర్ బెల్" కార్యక్రమం విజయవంతం చేయాలంటే, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ నీరు త్రాగడం యొక్క అవసరాన్ని గుర్తించి, ప్రతి గంటకు ఒకసారి నీరు తాగే అలవాటును అలవరుచుకోవాలని కె ఎస్ ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్,కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలానే ఉద్దేశం తోనే ప్రతి రోజు ఉచిత నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు "వాటర్ బెల్" కార్యక్రమం యొక్క లక్ష్యం మరియు దాని ప్రయోజనాలను గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ వివరించారు.తల్లిదండ్రులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని వాటర్ బాటిల్స్ తెచ్చుకోవడానికి ప్రోత్సహించాలని అన్నారు .మంచి నీరు ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. పద్మావతి, ఉపాధ్యాయులు ఈ. శైలజ, వి. కల్పన, ఎస్. కె కరీమున్నిసా బేగం, ఇతర ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక,శారీరక ఆరోగ్యాన్ని కాపాడకుందాం

### ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్తు

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 07



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని టకారిపాలెం ప్రాథమిక పాఠశాల నందు సోమవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయవాది కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మనందరం మన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యాయామం, సమతుల్య ఆహారం, మంచి నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, మరియు సామాజిక సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా మనం మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు.బాలలు ప్రారంభ దశలోనే పౌష్టికాహారం తీసుకుని భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన పౌరులుగా ఉండాలని ఆరోగ్యం పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎం. ప్రవీణ్ కుమార్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## "పూతలపట్టు నియోజకవర్గ సమస్యలపై చిత్తూరు కలెక్టర్‌ను కలిసిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్.."

"భూమిపై హక్కులు లేకుండా దశాబ్దాలుగా నివసిస్తున్న దళితుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోరాం.."

"ప్రజల సమస్యలు కేవలం లేఖలకే పరిమితం కాకూడదనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని భావించాం.."

"స్మశానం లేక ఇబ్బందులు పడుతున్న బంగారుపాలెం దళితులకు ప్రభుత్వం భూమి కేటాయింపుకు నిర్ణయం.."

"పూతలపట్టు శాసనసభ్యులు డా.. కలికిరి మురళీమోహన్.. "



స్వర్ణసాగరం తవణంపల్లె ఏప్రిల్-7

పూతలపట్టు నియోజకవర్గంలోని సమస్యలపై చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ని సోమవారం ఉదయం పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కలిసి విన్నవించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా చిత్తూరు జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ కు "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్" విన్నతిపత్రం అందజేసి పూతలపట్టు నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ 20 నుండి 25 రోజుల్లోపు సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వెలుపల పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ మీడియాతో మాట్లాడుతూ.. పూతలపట్టు నియోజకవర్గంలో ఎదురవుతున్న రెండు ప్రధాన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, తవణంపల్లె మండలంలోని ఏ. గొల్లపల్లె హరిజనవాడలో నివసిస్తున్న దళితుల స్థిర నివాసాలపై ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడం, సుమారు 50 సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్న వారు భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు ఎదుర్కొనకుండానే భూమి హక్కులను పొందేందుకు కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, 20 నుండి 25 రోజుల్లో ఒక ప్రత్యేక అధికారిని గ్రామానికి పంపించి సమగ్ర విచారణ చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజల భద్రత కోసం పని చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బంగారుపాలెం మండలంలో నివసిస్తున్న సుమారు 750 మందికి పైగా దళితులకు అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు స్మశాన వాటిక లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. ఈ సమస్యను కలెక్టర్ వివరించామని, అవసరమైతే భూమిని సొంతంగా కొని ఇవ్వాలని కలెక్టర్ నిర్ణయించడం ఆనందదాయకం" అని అన్నారు. ప్రభుత్వ రేటు ప్రకారం భూమిని కొనుగోలు చేసి శ్మశానం ఏర్పాటు చేద్దామని కలెక్టర్ చెప్పినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వాల సమయంలో ఓటిఎస్ (వన్ టైం సెటిల్మెంట్) పేరుతో ప్రజల వద్ద పదివేల నుండి 20వేల వరకు వసూలు చేసి, భూములపై హక్కు పత్రాలు ఇచ్చి అవసరం అయితే వాటిపై లోన్లు కూడా పొందవచ్చు అని మాయమాటలు చెప్పి ప్రజలను నట్టేట ముంచిందన్నారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం తాము కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులకు లేఖలు రాయడంలో సమయం తీసుకుంటుండటంతో, నేరుగా కలెక్టర్‌ను కలవడం ద్వారా సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబంలో తల్లి ఆరోగ్యంకోసం ప్రాధాన్యత నివ్వాలి

### డాక్టర్ పసుపులేటి వసుమతి.

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025 థీమ్ "ఆరోగ్యకర ఆరంభాలు-ఆశాజనక భవితవ్యాలు"

నెల్లూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 7

ఒకతల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పసుపులేటి వసుమతి పేర్కొన్నారు. సోమవారం, నెహ్రూ యువకేంద్ర నెల్లూరు, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో చైతన్యపురిలోని రిచ్ నర్సింగ్ కాలేజీ నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీ మరియు అవగాహన సదస్సును డాక్టర్ పి.వసుమతి ప్రారంభించి మాట్లాడుతూ ఒక కుటుంబంలో తల్లి యొక్క ఆరోగ్యంకోసం ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆకుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యంఅనేది దేశ భవిష్యత్తు నిర్మాణానికి, మానవజాతి మనుగడకు అత్యవసరమని ఆమె అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క 2025 థీమ్ "ఆరోగ్యకరమైన ప్రారంభం-ఆశాజనక భవిష్యత్తు" ఈ థీమ్ తల్లులు, నవజాత శిశువుల ఆరోగ్యం మరియు మనుగడను మెరుగుపరచడంపై దృష్టి పెడుతుందన్నారు. నివారించదగిన ప్రసూతి మరియు శిశు మరణాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రస్తుతం మారుతున్న జీవన విధానం, మత్తుపదార్థాల వినియోగం, పని ఒత్తిడి, నిద్రలేమి కారణాలతో రోగాలు చుట్టుముడుతున్నాయని. ప్రధానంగా మెడ, నడుము, మోకాళ్ల సమస్యలు, డయాబెటిక్, థైరాయిడ్, బీపీ, గుండె, కిడ్నీ, కాలేయం, మానసిక సమస్యలతో ఎక్కువమంది ఆస్పత్రులకు వస్తున్నారని ఆమె ఆవేదన చెందారు. ఇందులో ఎక్కువ శాతం మంది జీవనశైలి విధానంవల్లే రోగాలు కొని తెచ్చుకుంటున్నారని, సరైన ఆహార నియామాలు, తగినంత వ్యాయామం చేయడంవల్ల అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యవంతులుగా ఉండవచ్చుఅని అన్నారు. అందుకే ప్రతిఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకొంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి, అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తుందన్నారు.

శారీరక శ్రమతోనే ఆరోగ్యం.!ఆకుల మహేందర్ రెడ్డి, నెహ్రూ యువకేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్.




శారీరక శ్రమ కలిగినప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, అందుకే శారీరక వ్యాయామం తప్పనిసరని అన్నారు. జంక్‌ఫుడ్స్, వేపుళ్లు తినడం తగ్గించాలని. ఉప్పు, పంచదారను మితంగా తీసుకోవాలని. పిల్లలకు చిన్నప్పటి నుంచి ఆరోగ్య జీవన విధానాన్ని అలవాటు చేయించాలని అప్పుడే వారు పెద్దయ్యాక కూడా ఎటువంటి రోగాలు లేకుండా జీవించగలుగుతారని ఆయన అన్నారు. ఫైబర్ కలిగిన ఆహారం, తాజా ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను ఆహరంలో చేర్చుకోవాలని. మత్తుపదార్థాల జోలికి వెళ్లకుండా, పనిఒత్తిడి తగ్గించుకోవడానికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కొంతసేపైనా ఆనందంగా గడపడానికి ప్రయత్నించాలన్నారు.ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చును, తమ శరీర తత్వానికి అనుగుణంగా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ వసుమతిని నర్సింగ్ కాలేజీ సిబ్బంది, పీ.హెచ్.పీ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నర్సింగ్ కాలేజీ కరస్పాండెంట్ దుర్గారెడ్డి, పీ.హెచ్.పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఎన్ వై కే కోఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పైఅవగాహన




చిత్తూరు, స్వర్ణ సాగరం, ఏప్రిల్ 7

ఈరోజు చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా లీగల్ సెల్ అథారిటీ జడ్జ్ భారతి అధ్యక్షతన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై అవగాహన నిర్వహించడమైనది. శ్రీమతి భారతి మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క నినాదం ఆరోగ్యకరమైన ప్రారంభం, ఆశాజనక భవిష్యత్ అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్లడం జరుగుతుంది. తల్లి, నవ జాతక శిశువులు, ఆరోగ్యకరమైన కుటుంబాలు -సమాజానికి పునాది. ఈ దిశగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి హెచ్ ఓ డి అపోలో వారు మాట్లాడుతూ తల్లి, నవజాత శిశువుల మరణాలను అంతం చేయడానికి మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యం మరియు శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన గర్భాలు, మరియు జననాలు, మరియు మెరుగైన ప్రసవానంతర ఆరోగ్యానికి మత్తదు ఇవ్వడానికి, గర్భం, ప్రసవం, మరియు ప్రసవానంతర కాలానికి సంబంధించిన ఉపయోగకరమైన ఆరోగ్య సమాజాన్ని అందించుట. ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించుట ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ ప్రసాద్, డాక్టర్ దివ్య,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అనూష, డాక్టర్ అరుణ్ తేజ్ అర్బన్ పిహెచ్సి డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ ఆవరణంలో నూతనంగా నిర్మించిన గోశాలను ప్రారంభించిన .... శ్రీ శ్రీ నంజావధూత స్వామిజీ.

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 07







మండలంలోని నీలకంఠాపురంలో సోమవారం సి డబ్ల్యూ సి మెంబర్. ఎన్.రఘు వీరారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 18 జంటలకు ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించారు. భద్రాచలం సీతారాముల కల్యాణోత్సవ తలంబ్రాలతో నీలకంఠాపురం దేవస్థానములలోజరిన సీతారాముల కల్యాణోత్సవము మరియు సామూహిక వివాహాలు నిర్వహించబడినది... అనంతరం నూతన వధూవరులకు పెళ్లి భోజనం వడించిన రఘువీరా.. మడకశిర మండలంలోని నీలకంఠాపురం కోదండ రాముని ఆలయంలో సోమవారం ఉచిత సామూహిక వివాహాలు వైభవంగా జరిగాయి. రఘువీరారెడ్డి పెదనాన్న స్వర్గీయ శ్రీరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గత 44 ఏళ్లుగా ప్రతి యేటా శ్రీరామ నవమికి ఉచిత సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నారు. సీతారాముల కల్యాణోత్సవ శుభగడియల్లోకర్నాటక రాష్ట్రం పట్టనాయకనహళ్ళి శ్రీ శ్రీ నంజావధూతస్వామి ఆశీస్సులతో 18 జంటలు ఒక్కటయ్యాయి. వధూవరులకు నూతన వస్త్రాలు, తాళిబొట్లు, కాలిమెట్లు అందజేశారు.అతిథులకు విందు భోజనం ఏర్పాటు చేశారు.



# ఖతర్నాక్‌గా క్లీవేజ్ షోతో హీటెక్కిస్తున్న అమైరా దస్తూర్



## ప్రభాస్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టబోయిన రామ్ చరణ్..

### క్యాచ్ పట్టిన పవన్ కళ్యాణ్

లమెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన తాజా చిత్రం పెద్ది. ఈ మూవీ బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతుంది. శ్రీరామనవమి సందర్భంగా మూవీకి సంబంధించిన గ్లింప్స్ విడుదల చేశారు. ఇందులో చరణ్ డైలాగ్స్‌తో పాటు ఆయన పర్‌ఫార్మెన్స్ అదిరిపోయింది. ఏదైనా నేలమీద ఉన్నప్పుడే చేసేయ్యాలి.. పుడాతామా ఏంటి మళ్లీ అంటూ ఉత్తరాంధ్ర యాసలో రామ్ చరణ్ చెప్పే డైలాగ్స్ కేక పుట్టించాయి.ముఖ్యంగా గ్లింప్స్ చివర్లో రామ్ చరణ్ కొట్టిన సిక్స్ షాట్ మాత్రం హైలెట్ అని చెప్పాలి. రామ్ చరణ్ క్రీజ్ వదిలి ఫ్రంట్ పుట్ వచ్చి హ్యాండిల్ ను నేలకు కొట్టి మళ్లీ లేచి బంతిని బలంగా కొట్టడం గ్లింప్స్‌కి హైలైట్ అని చెప్పాలి. ఇది మెగా అభిమానులకి మంచి ఫీస్ట్‌గా మారింది. అయితే ఈ షాట్ వీడియోకు రకరకాలుగా క్రియేటివ్ వీడియోస్ చేస్తూ షేర్ చేస్తున్నారు. . తాజాగా ఓ నెటిజన్ షేర్ చేసిన క్రియేటివ్ వీడియో అదిరిపోయింది. ప్రభాస్ బౌలింగ్‌లో రామ్ చరణ్ బ్యాటింగ్ చేయగా, దాన్ని పవన్ కళ్యాణ్ క్యాచ్ పట్టుకున్నట్టు చేసిన ఓ మీమ్ తెగ వైరల్ అవుతుంది. ముగ్గురు హీరోలు ఒకే ఫ్రేములో కనిపించే సరికి ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు. ఇక ఇదిలా ఉంటే రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సినిమాపై మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. కాని ఈ సినిమా డిజాస్టర్ అయింది. ఇప్పుడు "పెద్ది" సినిమాపై మెగా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఫస్ట్ షాట్ పేరిట వచ్చిన గ్లింప్స్ ఆకట్టుకోవడంతో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. 2026 మార్చి 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉప్పెన ఫేం బుచ్చిబాబు సన దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఏఆర్ రెహమాన్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.చిత్రంలో రామ్ చరణ్ మాస్ అవతార్‌లో కనిపించనున్నాడు. రంగస్థలం తర్వాత తిరిగి రామ్ చరణ్ మాస్ లుక్‌లో కనిపించిన సినిమా ఇదే కావడంతో మూవీపై అంచనాలు ఏర్పడ్డాయి.



## ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అనుకున్నా..

టాలీవుడ్ లో తెలుగమ్మాయిలు చాలా తక్కువ. ఉన్నవాళ్లలో కూడా రెగ్యులర్ సినిమాలు చేసేవాళ్లు ఇంకా తక్కువని చెప్పొచ్చు. రీసెంట్ గా 'మ్యాడ్ స్క్వేర్'లో లైలా పాత్రలో కనిపించిన అలరించిన ప్రియాంక జవాల్కర్ తెలుగు బ్యూటీనే. అనంతపురంలో పెరిగిన ఈమె.. తాజాగా ఓ ఇంటర్వ్?్యరీలో మాట్లాడుతూ కెరీర్ ప్రారంభంలో అనుభవాల్ని పంచుకుంది. 'నేను సినిమాల్లో ప్రయత్నిస్తున్నానని మా ఇంట్లో తెలుసు. అలా నాకు విజయ్ దేవరకొండ 'ట్యాక్సీవాలా'చిత్రంతో అవకాశమొచ్చింది. అయితే వారం రోజుల షూటింగ్ అయ్యేంత వరకు ఎవరికీ ఈ విషయం చెప్పలేదు. గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద సంస్థలో నా మొదటి సినిమా. అసలు ఉంటానో మధ్యలోనే తీసేస్తారో అని భయంగా ఉండేది.' 'అందుకే షూటింగ్ మొదలైన వారం వరకు ఈ సినిమాలో నేనే హీరోయిన్ ఎవరికీ చెప్పలేకపోయా. కాస్త నమ్మకం రాగానే ఇంట్లో చెప్పాను. అప్పుడు వాళ్లు కూడా సంతోషపడ్డారు. తర్వాత అందరికీ చెప్పుకొన్నాను' అని ప్రియాంక చెప్పుకొచ్చింది. షార్ట్ ఫిల్మ్ తో కెరీర్ మొదలుపెట్టిన ప్రియాంక.. 2017లో 'కలవరమాయే' మూవీతో హీరోయిన్ అయింది. కానీ ట్యాక్సీవాలా చిత్రంతో గుర్తింపు వచ్చింది. తర్వాత ఎస్ఆర్ కళ్యాణ మండపం, తిమ్మరసు, టిల్లు స్క్వేర్ తదితర చిత్రాలు చేసింది. కాకపోతే ఈమెకు పెద్దగా గుర్తింపు రాలేదు.

## 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెలుగు ట్రైలర్ వచ్చేసింది. మైత్రి మేకర్స్ బ్యానర్‌లో వై రవిశంకర్, నవీన్ యేర్నేని ఈ మూవీని నిర్మించారు. ఏప్రిల్ 10న ఈ చిత్రం విడుదల కానుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిష నటించారు. ఇప్పటికే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీ తమిళ్ వర్షన్ ట్రైలర్ విడుదలైంది. ఏకంగా 35 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి ట్రెండింగ్‌లో ఉంది. ఫ్యాన్స్‌కు నచ్చే భారీ యాక్షన్ సీన్లు ఈ మూవీలో ఉన్నట్లు తెలుస్తోంది.

